# ఇంటర్ పరీక్షలు ఫిబ్రవరి 27 నుంచి

- అదే నెల 1 నుంచి ప్రాక్టికల్స్
- మంత్రి గంటా వెల్లడి

ఈనాడు డిజిటల్, విశాఖపట్నం: ఇంటర్మీడియట్ పరీక్షలు 2019 ఫిబ్రవరి 27 నుంచి మొదలుకానున్నాయి. మొదటి సంవత్సరం పరీక్షలు 27 నుంచి ఆరంభమై మార్చి 16తో ముగుస్తాయి. రెండో సంవత్సరం పరీక్షలు ఫిబ్రవరి 28 నుంచి మార్చి 18 వరకు జరగనున్నాయి. ఈ మేరకు 2018-19 విద్యా సంవత్సర షెడ్యూల్‌ను బుధవారం విశాఖలో మానవ వనరుల మంత్రి గంటా శ్రీనివాసరావు విడుదల చేశారు. ఈ పరీక్షలు ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయన్నారు. ఎథిక్స్, హ్యూమన్ వాల్యూస్ పరీక్షను 2019 జనవరి 28న, ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షను జనవరి 30న ఆన్‌లైన్‌లోనే నిర్వహిస్తామన్నారు. వీటిని ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తారని చెప్పారు.

## ఇన్విజిలేటర్లకూ జంబ్లింగ్

ఇంటర్ ప్రయోగ పరీక్షలు 2019 ఫిబ్రవరి ఒకటి నుంచి 20 వరకు జరుగుతాయని, గతేడాది మాదిరిగానే జంబ్లింగ్ పద్ధతిలోనే నిర్వహిస్తున్నట్లు మంత్రి గంటా పేర్కొన్నారు. విద్యార్థులతో పాటు ఇన్విజిలేటర్లకు కూడా జంబ్లింగ్ ఉంటుందని చెప్పారు.

## డిసెంబరులో స్వర్ణోత్సవాలు

ఇంటర్మీడియట్ బోర్డు ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తవుతున్నందున ఈ ఏడాది డిసెంబరు మూడో వారంలో స్వర్ణోత్సవాల నిర్వహణకు నిర్ణయించినట్లు మంత్రి శ్రీనివాసరావు తెలిపారు. సమావేశంలో గిరిజన సంక్షేమ, వైద్య శాఖల మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్, ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ ఉదయలక్ష్మి, పాడేరు ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, విశాఖ జడ్పీ ఛైర్‌పర్సన్ లాలం భవాని పాల్గొన్నారు.

## పరీక్షల షెడ్యూల్

| మొదటి సంవత్సరం | | రెండో సంవత్సరం | |
|---|---|---|---|
| తేదీ | పరీక్ష పేపర్ | తేది | పరీక్ష పేపర్ |
| 27.02.2019 | సెకండ్ లాంగ్వేజ్ | 28.02.2019 | సెకండ్ లాంగ్వేజ్ పేపర్ |
| 01.03.2019 | ఇంగ్లిష్ | 02.03.2019 | ఇంగ్లిష్ |
| 05.03.2019 | మ్యాథమెటిక్స్ పేపర్-1ఏ<br>బోటనీ<br>సివిక్స్ | 06.03.2019 | మ్యాథమెటిక్స్- 2ఏ<br>బోటనీ<br>సివిక్స్ |
| 07.03.2019 | మ్యాథమెటిక్స్ పేపర్-1బి<br>జువాలజీ<br>హిస్టరీ | 08.03.2019 | మ్యాథమెటిక్స్ - 2బి<br>జువాలజీ<br>హిస్టరీ |
| 09.03.2019 | ఫిజిక్స్<br>ఎకనామిక్స్ | 11.03.2019 | ఫిజిక్స్<br>ఎకనామిక్స్ |
| 12.03.2019 | కెమిస్ట్రీ<br>కామర్స్<br>సోషియాలజీ<br>ఫైన్ ఆర్ట్స్, మ్యూజిక్ | 13.03.2019 | కెమిస్ట్రీ<br>కామర్స్<br>సోషియాలజీ<br>ఫైన్ ఆర్ట్స్, మ్యూజిక్ |
| 14.03.2019 | జియాలజీ<br>పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్<br>లాజిక్<br>బ్రిడ్జి కోర్సు మేథ్స్ | 15.03.2019 | జియాలజీ<br>పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్<br>లాజిక్<br>బ్రిడ్జి కోర్సు మేథ్స్ |
| 16.03.2019 | మోడరన్ లాంగ్వేజ్ | 18.03.2019 | మోడరన్ లాంగ్వేజ్ |